క్లుప్తంగా

వ్యాపారుల మద్దతు వైఎస్ జగన్‌కే



గుడివాడ టౌన్: పట్టణంలో వ్యాపారులు వైఎస్సార్ సీపీ వైపు మొగ్గుచూపుతున్నారని ఆ పార్టీ నాయకులు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలోని ప్రధాన రహదారుల్లోని వ్యాపార సముదాయాలలో నాయకులు శుక్రవారం ప్రచారం నిర్వహించారు. 'మా ఓటు జగనన్నకే అనే ప్లకార్డులు చేతబూని వ్యాపారులను ఓట్లు అభ్యర్థించారు. జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పాలనకు గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని)కి అనుకూలంగా ఓట్లు వేస్తామని హామీ ఇచ్చారని నాయకులు అన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ కృష్ణాజిల్లా అధికార ప్రతినిధి ఎంవీ నారాయణరెడ్డి, పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, నాయకులు జిల్లా రఘు, కృష్ణ మోహన్, ఆంజనేయ ప్రసాదు, వెంకట్, టీవీ రమణకుమార్, దుడ్డు చిన్నా, చందరాల హరిరాంబాబు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ విజయమే లక్ష్యం



కైకలూరు: సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థులు ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్), ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్‌యాదవ్ విజయమే లక్ష్యంగా పనిచేయాలని ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ పేర్కొన్నారు. కలిదిండి మండలం కొండంగి, కొండంగి పల్లిపాలెం, యడవల్లి, మట్టగుంట, పెదలంక, పల్లిపాలెం, పెదపట్లపూడి, రామకృష్ణాపురం, మూల లంక గ్రామాల్లో శుక్రవారం ఆయన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి దూలం నాగేశ్వరరావు, ఏలూరు ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్ కుమార్ యాదవ్‌ను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు బైక్ ర్యాలీ నిర్వహించారు.

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీనే గెలిపిద్దాం

ముదినేపల్లి రూరల్: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలని ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు కోమటి విష్ణువర్ధన్ అన్నారు. మండలంలోని కొరగుంటపాలెంలో ముదిరాజుల మండల స్థాయి ఆత్మీయ సమావేశాన్ని శుక్రవారం ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న విష్ణువర్ధన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగనన్న పాలనలో ముదిరాజు కులస్తులకు ఎంతో ప్రాధాన్యం ఇచ్చి పలు పదవులు కట్టబెట్టారన్నారు. వీరి సంక్షేమం కోసం అనేక అభివృద్ధి పథకాలు అమలులోకి తెచ్చారని చెప్పారు. టీడీపీ నేతలు కులాలను రెచ్చగొడుతూ రాజకీయంగా పబ్బం గడుపుకునేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి తరుణంలో ముదిరాజులంతా సమైక్యంగా వైఎస్సార్ సీపీని గెలిపించుకుని జగనన్నను తిరిగి ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. పార్టీ తరఫున ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీ చేస్తున్న కారుమూరి సునీల్‌కుమార్‌యాదవ్, దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్)ను అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేయాలని కోరారు. సర్పంచ్ పేరే రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో సంఘ నాయకులు తుమ్మ రామశాస్త్రీ, మంచాల బుజ్జి, పేరం ధర్మరాజు, పాల్గొన్నారు.

ఓటమి భయంతోనే ఎన్డీఏ కూటమి విష ప్రచారం

ఎమ్మెల్యే కొడాలి నాని

గుడివాడరూరల్: ఓటమి భయంతోనే ఎన్డీఏ కూటమి విష ప్రచారం చేస్తోందని ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) పేర్కొన్నారు. మండలంలోని బొమ్ములూరు, లక్ష్మీనగర్ కాలనీ, కొత్త మల్లాయపాలెం, పాత మల్లాయపాలెం, శ్రీకాళహస్తీ కాలనీల్లో శుక్రవారం ఎమ్మెల్యే కొడాలి నాని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారాల్లో ఆయా గ్రామాలకు విచ్చేసిన ఎమ్మెల్యే కొడాలి నానికి పూల వర్షం కురిపిస్తూ గజమాలలతో పార్టీ శ్రేణులు స్వాగతం పలికారు. అనంతరం మహిళలు మంగళహారతులు ఇచ్చి కొడాలి నాని విజయం తథ్యమన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొడాలి నాని మాట్లాడుతూ సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మరోసారి ప్రజలందరూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మద్దతుగా నిలవాలని కోరారు. పొరపాటును చంద్రబాబుకు ఓటు వేస్తే పథకాలన్నీ ముగిసిపోతాయన్నారు. ప్రజలు చంద్రబాబును నమ్మే పరిస్థితుల్లో లేరని, ఎన్ని హామీలు ఇచ్చినా పట్టించుకోవడం లేదని విమర్శించారు. పీఎం నరేంద్రమోదీ, అమిత్‌షాతో చంద్రబాబు ఉమ్మడి సభలు పెట్టిస్తున్నారన్నారు. మనకు రావాల్సిన ప్రత్యేక హోదాపై ఇప్పటి వరకు కనీసం స్పందించలేదన్నారు. కేవలం అధికారం కోసం చంద్రబాబు సకల ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. వీటిని ప్రజలు పట్టించుకోవడం లేదన్నారు. ఇదే చంద్రబాబు పీఎం మోదీ అంత అవినీతి పరుడు దేశంలోనే లేడని ఆనాడు అన్నాడన్నారు. నేడు కూటమిలో చేరగానే అదే నోటితో మోదీని పొగుడుతున్నాడని ఎద్దేవా చేశారు. ఈనెల 13న జరిగే ఎన్నికల్లో ప్రజలందరూ సీఎం జగన్‌కు మద్దతుగా నిలవాలని కోరారు. మచిలీపట్నం ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖరరావు, గుడివాడ ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు ఫ్యాన్ గుర్తుపై ప్రజలందరూ ఓట్లు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మార్కెట్‌యార్డ్ చైర్మన్ మట్టా నాగమణివిక్టర్, జిల్లా యువజన విభాగ అధ్యక్షుడు మెరుగుమాల కాళీ, ఎంపీపీ గద్దే పుష్పరాణి, జెడ్పీటీసీ సభ్యుడు రామకృష్ణ, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మట్టా జాన్‌విక్టర్, నాయకులు గుత్తా నాని, కల్యాణ్, సత్యదుర్గాప్రసాద్, ఆనంద్, గిరి బాబాయ్, బోయిన శేఖర్, దోమ రఘు, మెండ నాగరాజు, మురారి నగేష్, ముత్త సత్యనారాయణ, గోవాడ చంటి, తోట రాజేష్, గంటా సురేష్, కారే జోసఫ్, సత్యనారాయణ, పవన్‌కుమార్, లోయ రాజేష్, కలపాల కిరణ్, మొండ్రు వెంకటేశ్వరరావు, చుండూరి శేఖర్, నీరుడు ప్రసాద్, కర్రే నాని, చిన్ని, చింతాడి నాగూర్, గంటా శ్రీను తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే కొడాలి నానికి దిష్టి తీస్తున్న మహిళలు



గజమాలతో కొడాలి నానికి స్వాగతం పలుకుతున్న నాయకులు

సకల జనుల సంక్షేమమే జగన్ లక్ష్యం

రిమ్మనపూడి(పామర్రు): సకల జనుల సంక్షేమం కోసం కృషి చేసే సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని రానున్న ఎన్నికల్లో మరోసారి గెలిపించడమే లక్ష్యంగా కృషి చేయాలని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ అన్నారు. పామర్రు మండలంలోని రిమ్మనపూడి శివారు అంకామ్మగుంట, జువ్వనపూడి వారి గూడెం, కొండిపర్రు, జురువరంలో శుక్రవారం ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని ప్రజలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. అక్కచెల్లెమ్మలు విజయహారతులను అందించారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించి జగనన్న మేనిఫెస్టోని తెలియజేసి, పేదల అభివృద్ధి కోసం ఈ మేనిఫెస్టో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న పాలనలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు ఇచ్చారన్నారు. ప్రతి ఊరి రూపు రేఖలను మార్చి అభివృద్ధి చేశామన్నారు. ప్రతి ఒక్కరికీ అండగా నిలిచామన్నారు. ప్రజలకు సేవకుడిలా ఉండటమే తన లక్ష్యమన్నారు. సకల జనుల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న జగనన్న ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. ఈ ఎన్నికల్లో మచిలీపట్నం ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖరరావును, పామర్రు ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు ఫ్యాను గుర్తుపై రెండు ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. తౌలుత గ్రామంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు కె.స్వరూపరాణి, ఎంపీటీసీ సభ్యురాలు తలారి మహేష్ పాల్గొన్నారు.

చంద్రబాబు మాయమాటలు నమ్మొద్దు

భూషణగుళ్ల(పెదపారుపూడి): చంద్రబాబు మాయ మాటలు నమ్మితే నట్టేట ముంచేస్తాడని, ప్రజలకు మంచి చేసిన జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలంతా ఆశీర్వదించాలని పామర్రు వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కైలే అనిల్‌కుమార్ అన్నారు. మండలంలోని భూషణగుళ్లలో సీనియర్ నేత ఆల రమేష్ ఆధ్వర్యంలో శుక్రవారం అనిల్‌కుమార్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతిఒక్కరూ వారి రెండు ఓట్లను ఒకటి ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు, రెండోది ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖరరావుకు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎంపీపీ గోగం సురేష్, వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి మూల్పూరి హరీష, ఎస్సీ సెల్ మండల కన్వీనర్ దొండపాటి రాంబాబు, ఎంపీటీసీ మాజీ సభ్యురాలు సుజాత, మండల సచివాలయాల కన్వీనర్ జాజుల చిన్నారి, నాయకులు కోటయ్య, శివరామప్రసాద్, రమేష్, ఎలిసి డేవిడ్‌రాజు, కోటేశ్వరరావు, నాగరాజు, శ్రీధర్, చంద్రశేఖర్, రాజు తదితరులు పాల్గొన్నారు.



ప్రచారంలో భాగంగా ప్రజలకు అభివాదం చేస్తున్న కైలే అనిల్‌కుమార్



కైలేను గజమాలతో సత్కరిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

కైకలూరులో ముమ్మరంగా వైఎస్సార్ సీపీ ప్రచారం



కైకలూరు శివారు ఏలూరు రోడ్డు వద్ద ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్ సతీమణి వీరాకుమారి



వెలంపేటలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్ పెద్ద కోడలు శ్రీఅనుపమ

కైకలూరు: సార్వత్రిక ఎన్నికల్లో ప్రచార పర్వం తుది దశకు చేరడంతో ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) కుటుంబ సభ్యులు ముమ్మరంగా ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. కై కలూరులో ఎమ్మెల్యే డీఎన్నార్ సతీమణి వీరాకుమారి, కోడళ్లు శ్రీఅనుపమ, స్వాతి, మనవళ్లు, మనవరాళ్లు ఈశ్వర్, కార్తీక్, అక్షిత, హాసిని శుక్రవారం ప్రచారం చేపట్టారు. వెలంపేట, ఇస్లాంపేట, ఏలూరు రోడ్డు, 7, 8 వార్డులు, రైల్వేగేటు సమీప వార్డుల్లో విడివిడిగా ప్రచారాలు చేశారు. వీరు మాట్లాడుతూ ఎమ్మెల్యే డీఎన్నార్ నిత్యం ప్రజలతో మమేకమై ప్రజలకు అందుబాటులో ఉంటారన్నారు. నియోజకవర్గంలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించి డీఎన్నార్ ఓట్లు అడుగుతున్నారని చెప్పారు. ఎమ్మెల్యేగా డీఎన్నార్‌ను, ఎంపీగా కారుమూరి సునీల్‌కుమార్‌యాదవ్‌ను అత్యధిక ఓట్లు మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రతి ఓటరు రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ అడవి కృష్ణ, వైస్ ఎంపీపీ మహమ్మద్ జహీర్, ఏలూరు జిల్లా ముస్లీం మైనార్టీ సెల్ కార్యదర్శి షేక్ రఫీ, నాయకులు సమయం వీరాంజనేయులు, పంజా నాగు, కొండరాజు, విమల్, తోట మహేష్, కొండరాజు, నిమ్మల శ్రీనివాసరావు పాల్గొన్నారు.



కైకలూరు ఇస్లాంపేటలో ప్రచారం చేస్తున్న చిన్న కోడలు స్వాతి

గుడ్లవల్లేరులో ఎన్నికల ప్రచారం



గుడ్లవల్లేరు: గుడ్లవల్లేరులో శుక్రవారం భారీగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ల 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని), ఎంపీ అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావుకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తిరిగి రాష్ట్రంలో జగన్ మోహన్‌రెడ్డి పాలనకు ప్రజలు మద్దతు ఇవ్వాలని నాయకులు కోరారు. కార్యక్రమంలో పెయ్యల సురేష్, కొడాలి సుధాకర్, నాని, రంగారావు, డి. భాగ్యలక్ష్మి, పి. పూర్ణకవిత పాల్గొన్నారు.

ముస్లింల మద్దతు వైఎస్సార్ సీపీకే

పామర్రు: ముస్లింల మద్దతు వైఎస్సార్ సీపీకే అని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ సోదరుడు జగదీష్ సతీమణి అమృత పేర్కొన్నారు. స్థానిక గఫార్‌సెంటర్, 18వ వార్డులలో ఆమె శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ కూటమికి ఓట్లు వేస్తే నాలుగు శాతం ముస్లిం రిజర్వేషన్‌ను మాయం చేస్తారన్నారు. జగనన్న సంక్షేమ పాలనలో ముస్లింలకు సముచిత స్థానం కల్పించి వారిని అన్ని విధాలా ఆదుకున్నట్లు పేర్కొన్నారు. ఈ ఎన్నికలలో ముస్లింలందరూ మచిలీపట్నం ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖరరావు, పామర్రు ఎమ్మెల్యే అభ్యర్థి కైలే అనిల్‌కుమార్‌ను గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆరేపల్లి శ్రీనివాసరావు, మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ నయిముద్దీన్, నాయకులు బొమ్మారెడ్డి కృష్ణారెడ్డి, ఆరుమళ్ల శ్రీనాథ్‌రెడ్డి, ఎన్.శ్రీలక్ష్మీ, ముస్లిం నాయకులు ఎండీ హస్మతుల్లా, ఎండీ జమీల్, సోయబ్‌హుస్సేనీ, అబ్దుల్ ఖాలీఫ్, ఎండీ అమీర్, షేక్ ఫెరోజ్, బాజానీ తదితరులు పాల్గొన్నారు.



సంక్షేమ పథకాల పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్ సోదరుడు జగదీష్ సతీమణి అమృత

వైఎస్సార్ సీపీలో భారీగా చేరికలు



పార్టీలో చేరిన కార్యకర్తలతో వైఎస్సార్ సీపీ నాయకులు

గుడ్లవల్లేరు: గుడ్లవల్లేరు మండలం కూరాడ గ్రామానికి చెందిన టీడీపీ శ్రేణులు శుక్రవారం వైఎస్సార్ సీపీలో చేరారు. టీడీపీ శ్రేణులకు వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ సాయిన రవికుమార్, నాయకుడు పాలేటి చంటి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలన కొనసాగాలనే సంకల్పంతో పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు కె. బాబ్జి, ఎం.మురళి, బి.జితేంద్ర, ఎస్. దుర్గాప్రసాద్, కె.నాగు, కిషోర్ నాయుడు, శంకర్, రంగారావు పాల్గొన్నారు.

కైలేకు బ్రహ్మరథం పట్టిన ప్రజలు

పమిడిముక్కల: మంటాడ సెంటర్ శుక్రవారం రాత్రి జనసంద్రంలా మారింది. తమ అభిమాన నాయకుడిని ఆశీర్వదించేందుకు తాడంకి, గురజాడ గ్రామాల నుంచి అధిక సంఖ్యలో యువత, మహిళలు మంటాడ సెంటర్‌కు తరలివచ్చారు. ఎన్నికల ప్రచారం కోసం మంటాడ వచ్చిన ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్‌పై పూలవర్షం కురిపించారు. మహిళలు గుమ్మడికాయతో దిష్టితీసి హారతులిచ్చారు. ప్రజలు బ్రహ్మరథం పట్టారు. క్రేన్‌తో గజమాలను ఎమ్మెల్యేకు వేశారు. యువత భారీ బైక్ ర్యాలీతో ఘన స్వాగతం పలికారు. విజయోత్సవ సభలా జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ గెలుపు తథ్యమని, దీన్ని ఆపడం ఎవరి తరమూ కాదన్నారు. పేదల సంక్షేమ పథకాలు ఆపేందుకు పెత్తందార్లు కుట్రలు పన్నుతున్నారన్నారు. కూటమి బూటకపు మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. అన్ని వర్గాల సంక్షేమం సీఎం జగన్‌తోనే సాధ్యమన్నారు. కుల, మత, పార్టీలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించారని, 99 శాతం ఎన్నికల హామీలను నెరవేర్చారని తెలిపారు. రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖరరావు, తనను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు యలమంచిలి గణేష్, ఎంపీటీసీ సభ్యులు మేరుగ లక్ష్మి, కూచిపూడి శ్రీలక్ష్మి, సర్పంచ్‌లు ధనలక్ష్మి, వెంకటేశ్వరరావు, నాయకులు మస్తాన్‌రావు, రాంబాబు, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

పైడికొండలపాలెంలో..

ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ పైడికొండలపాలెం, ఫత్తేలంక, అమీనపురం, వీరంకి గ్రామాల్లో కూడా ఎన్నికల ప్రచారం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కాసాని వేద సుప్రజ, సర్పంచ్‌లు కాసాని నాగేశ్వరమ్మ, హిదయతుల్లా, ఎంపీటీసీ గుర్విందపల్లి వంశీ పాల్గొన్నారు.



మంటాడ సెంటర్లో జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతున్న కైలే అనిల్‌కుమార్



మంటాడ సెంటర్లో ప్రజలకు అభివాదం చేస్తున్న కైలే అనిల్‌కుమార్

అనిల్‌కుమార్ విజయాన్ని కాంక్షిస్తూ..

పామర్రు: పామర్రు ఎమ్మెల్యే అభ్యర్థి కైలే అనిల్‌కుమార్ మళ్లీ విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ ఆర్బీకే మండల అధ్యక్షుడు ఆరుమళ్ల శ్రీనాథ్‌రెడ్డి శుక్రవారం నూతన వస్త్రాలను ఎమ్మెల్యేకు అందజేశారు. శ్రీనాథ్‌రెడ్డి మాట్లాడుతూ 2019లో వచ్చిన మెజార్టీ కంటే మరింత ఎక్కువ మెజార్టీతో విజయం సాధించాలని, నియోజకవర్గ ప్రజలకు మరిన్ని మెరుగైన సేవలు అందించాలని పేర్కొన్నారు. మండలంలోని వైఎస్సార్ సీపీ ముఖ్యనాయకులను కూడా నూతన వస్త్రాలతో అభినందించారు. వైఎస్సార్ సీపీ నాయకులు తమ్మా మతిరెడ్డి, ఆరేపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు.



అనిల్‌కుమార్‌కు నూతనవస్త్రాలను అందజేస్తున్న శ్రీనాథ్‌రెడ్డి తదితరులు

సీఎం సభను విజయవంతం చేయండి



వరహాపట్నంలో ప్రచారం చేస్తున్న బీవీ రావు

కైకలూరు: సిద్ధం సభ ఎన్నికల ప్రచారానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శనివారం కైకలూరు వస్తున్నారని, ఈ కార్యక్రమాన్ని వైఎస్సార్ సీపీ శ్రేణులు విజయవంతం చేయాలని ఉభయగోదావరి జిల్లాల ఎన్నికల సమన్వయకర్త బీవీ.రావు పేర్కొన్నారు. కలిదిండి, వరహాపట్నం, దొడ్డిపట్లలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. సీఎం సభకు వేలాదిగా తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఉదయభాస్కర్, నున్న భగవానులు, నున్న రామచంద్రరావు, బోయిన సత్యనారాయణ, నీలపాల భోగేశ్వరరావు, సాంబశివరావు, బుర్ల కిరణ్ , దాసరి అబ్రహాం లింకన్, బుసనబోయిన శ్రీనివాస్, ఉప్పలపాటి నాగమణి, గంగుల ఆంజనేయులు, నాగబాబు, అంజి పాల్గొన్నారు.

కృష్ణయ్యపై దాడి అమానుషం



గుడివాడ టౌన్: బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్యపై టీడీపీ గూండాలు దాడి చేయడం అమానుషం అని గుడివాడ నియోజకవర్గ బీసీ సంఘం నాయకులు అన్నారు. బీసీ సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు రావులకొల్లు మల్లేశ్వరరావు నివాసంలో సంఘం నియోజకవర్గ కార్యవర్గ సమావేశం శుక్రవారం జరిగింది. సమావేశం ఆర్. కృష్ణయ్యపై దాడిని ఖండిస్తూ తీర్మానం చేసింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా శ్రీకాళహస్తి ఎమ్మెల్యే అభ్యర్థికి మద్దతుగా ప్రచారంలో ఉన్న కృష్ణయ్యపై రాళ్లు విసరడం అప్రజాస్వామికం అన్నారు. దాడిచేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, టీడీపీ ఈ విధమైన దాడులను ప్రోత్సహించడం సరైన విధానం కాదన్నారు. నియోజకవర్గ అధ్యక్షుడు ఎ.ఆదివిష్ణు, నాయకులు వై.గోవర్ధనరావు, జి.ప్రభాకరరావు, శ్రీనివాసరావు, బి.సూర్యనారాయణ, ఎస్.గణేష్‌బాబు, వి.వెంకట రవికుమార్ పాల్గొన్నారు.

క్రైస్తవులు జగన్‌కు మద్దతు పలకాలి



జగనన్నకు సంఘీభావం తెలుపుతున్న క్రైస్తవ సంక్షేమ సంఘ సభ్యులు

పామర్రు: త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో క్రైస్తవులందరూ జగనన్నకే మద్దతు పలికి సంక్షేమ పాలనకు మరోసారి శ్రీకారం చుట్టాలని ఏపీ క్రైస్తవ సంక్షేమసంఘ అధ్యక్షుడు సాల్మన్ కొల్లాబత్తుల అన్నారు. స్థానిక చాట్లవానిపురంలోని విజన్ లైఫ్‌సెంటర్‌లో 2024లో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో క్రైస్తవుల పాత్ర అనే అంశంపై డిబేట్‌ను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024లో జరిగే ఎన్నికల్లో భారత రాజ్యాంగ హక్కులను కాపాడగల నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని పేర్కొన్నారు. పేదలకు న్యాయం చేయగల సత్తా ఉన్న దమ్ము, ధైర్యం ఉన్న నాయకుడు జగన్‌కే క్రైస్తవులు అందరూ అండగా నిలవాలన్నారు. క్రైస్తవులు అందరూ ఫ్యాను గుర్తుపై ఓట్లు వేసి మచిలీపట్నం ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖరరావు, పామర్రు ఎమ్మెల్యే అభ్యర్థి కైలే అనిల్‌కుమార్‌ను గెలిపించాలని కోరారు. క్రైస్తవ సంఘ నాయకులు టీ షాలేం రాజు, వై సంగీతరావు, మోషే, చంటిబాబు, ఆదాము, దైవ, కృపాసాగర్, చంద్రశేఖర్, ఎలీషా, పాల్ పాల్గొన్నారు.

అక్రమంగా నిల్వ ఉంచిన మద్యం స్వాధీనం

హనుమాన్‌జంక్షన్ రూరల్: బాపులపాడు మండలం తిప్పనగుంటలో అక్రమంగా నిల్వ ఉంచిన మద్యం బాటిళ్లను ఎస్ఈబీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. గ్రామంలోని ఓ రైస్ మిల్లులో మద్యం నిల్వలు ఉన్నట్లుగా సమాచారం అందటంతో గురువారం రాత్రి ఎస్ఈబీ, వీరవల్లి పోలీసులు, ఎన్నికల స్క్వాడ్ అధికారులు సమష్టిగా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో 125 మద్యం బాక్సులను గుర్తించారు. దీనిపై రైస్‌మిల్లు యజమానులపై ఎస్ఈబీ అధికారులు కేసు నమోదు చేశారు.